విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 29, సెప్టెంబరు 2024

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి

విశాలాంధ్ర నంద్యాల అర్బన్: బ్రిటీష్ సామ్రాజ్య వాదుల గుండెల్లో భగత్ సింగ్ సింహస్వప్నమని ఆయన ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎ ఐ వైఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాలలో సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శులు ధనుంజయ్, నాగరాముడులు మాట్లాడుతూ భగత్ సింగ్ పేరు వింటేనే రోమాలు నిక్కబొడుస్తాయని, బ్రిటీష్ అధికారులు సైతం తమకు తెలియకుండానే శాల్యూట్ చేస్తారన్నారు. నవతరానికి ఒక స్ఫూర్తి అన్నారు. చిన్ననాటి నుంచే నరనరాల్లో దేశభక్తిని ఇనుమడింప చేసుకున్నాడన్నరు భగత్‌సింగ్ అన్నారు. ఆశయ సాధనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు డి.శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు భాస్కర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు తరుణ్, సిద్ధు, ఏఐవై ఎఫ్ నాయకులు చందు, లోకేష్, మధు పాల్గొన్నారు.

మన దేశ ఐక్యత-స్వేచ్ఛకు నిర్వచనం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: ఐక్యత- స్వేచ్ఛా తన ఊపిరిగా చిరునవ్వుతో ఉరికొయ్యలకు ప్రాణాలు విడిచిన అమరవీరుడు భగత్ సింగ్ అని ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే. మాబు హుస్సేన్ అన్నారు. శనివారం భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివిధ పాఠశాలల్లో విద్యార్థులతో ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మహబూబ్ హుస్సేన్ మాట్లాడుతూ నాటి తరానికే కాదు తరతరాలకు ఆదర్శంగా నిలిచాడని యువత ఆయన స్ఫూర్తిగా నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు రంగన్న, మద్దిలేటి, ఎస్.ఎఫ్.ఐ. నాయకులు రహీం, కార్తీక్, నిఖిల్, సూరి, రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్, గుర్రం జాషువా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కేపిజి ఉన్నత పాఠశాలలో భారత స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ మరియు నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు.. అపుష్మ ఆళ్లగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు అమీర్ భాష మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. భగత్ సింగ్ ఒక విప్లవ జ్యోతి, స్వాతంత్ర సమరయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెపిజి ఉపాధ్యాయ బృందం రఫీ, జమాల్ బాషా, లక్ష్మిరెడ్డి, దేవి, సుమలత, ఫరీదా పాల్గొన్నారు.

భగత్ సింగ్ బాటలో విద్యకై ఉద్యమించాలి

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్: భగత్ సింగ్ బాటలో విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె దినేష్ కుమార్, డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు రామ్ నాయక్‌లు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని భగత్ సింగ్ జయంతి నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రఘురామ ఆచార్యులు భగత్‌సింగ్ పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సాయి, ప్రశాంత్, నాయకులు బాబు, దిలీప్, రవి, బాలాజీ, భరత్, మణి, మురళి పాల్గొన్నారు.

విప్లవ ధ్రువతార సర్దార్ భగత్ సింగ్

విశాలాంధ్ర, జూపాడు బంగ్లా: మండలంలో ని భాస్కరాపురం గ్రామంలో, జూపాడు బంగ్లాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్వాతంత్ర సమరయోధుడు, దేశ యువతకు స్ఫూర్తి, విప్లవవీరుడు సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతిని, సీపీఐ,ఎఐవైఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. డాక్టర్ గురుకుల పాఠశాలలో సర్దార్ భగత్ సింగ్ గురించి విద్యార్థులకు వివరించారు, అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ వేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, ఎఐవైఫ్ నాయకులు చందా రమేష్,, శివ ,ఎఐఏస్ ఫ్ మాజీ నాయకులు స్వామన్న, రవికుమార్, రమేష్, బషీర్, అజయ్, సురేష్, పాల్గొన్నారు.

చిరస్మణీయుడు భగత్ సింగ్

విశాలాంధ్ర డోన్ రూరల్: బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెలలో రైళ్ళు పరిగెత్తించి స్వతంత్ర ఉద్యమంలో చిన్న వయసులోనే ప్రాణాలు విడిచిన సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా ఏఐ ఎస్ ఎఫ్ ఏఐవైఎఫ్ అందరికీ ఆదర్శం అని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మోటా రాముడు అన్నారు. పట్టణంలోని నక్కి రామన్న భవన్ నందు భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్. ఏ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్ సిపిఐ పార్టీ డోన్ మండల సాయి కార్యదర్శి హుస్సేన్ పీరా ఏఐటి యుసి మండల కార్యదర్శి అబ్బాస్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రంగస్వామి మండల అధ్యక్షుడు విజయ్ చేతివృత్తుల దారుల సంఘం మండల కార్యదర్శి రామ్మోహన్. రామ్మోహన్. నాయకులు మనోజ్ మాట్లాడుతూ భగత్ సింగ్ సేవలను వివరించారు.

మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుంటే మార్క్ ఫెడ్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం..

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు

విశాలాంధ్ర -పాములపాడు/ జూపాడుబంగ్లా :- నందికొట్కూరు నియోజకవర్గంలో అత్యధికంగా మొక్కజొన్న పంటను రైతులు సాగు చేసారని వేలాది హెక్టార్లలో సాగుచేసిన పంట వర్షం దాటికి తట్టుకొని అరకొర చేతికి వచ్చిందని తీరా పంట చేతికి వచ్చిన తర్వాత మద్దతు ధర లేకపోవడం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారుల పడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటా 3,500 ధర కల్పించలని లేని పక్షంలో మార్క్ ఫెడ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు హెచ్చరించారు. శనివారం పాములపాడు, జూపాడు బంగ్లాలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య జిల్లా నాయకులు రమేష్ బాబులతో కలిసి రైతుల మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నంది కొట్కూరు ఆళ్లగడ్డ ప్రాంతాల్లో మొక్కజొన్న సాగు అధికంగా ఉందని వర్షాల వల్ల అనేక మంది రైతులు పంట దిగుబడి రాక నష్టపోయారని చేతికి వచ్చిన పంటను అమ్ముకోలేక దళారీల చేతుల్లో పడి క్వింటా 2000 నుండి 2200 వరకు రూపాయలు మాత్రమే అమ్ము కుంటున్నారని ప్రభుత్వం మాత్రం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా చేతులు దులుపుకుంటుందని వారు అన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని వారు మార్కెట్ అధికారులను కోరారు లేని పక్షంలో మార్క్ఫెడ్ కార్యాలయాన్ని కలెక్టర్ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు అల్లబకాన్ భాష నజీర్ రాముడు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కండి..,

విశాలాంధ్ర ఆత్మకూరు రూరల్: అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం 100 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమాత్రం చేయ లేదని ప్రజా సమస్యలు తీవ్ర వేశాయని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం జగద్గురు మఠం లో ఆత్మకూరు, పాములపాడు,కొత్తపల్లి, వెలుగోడు మండలాల సీపీఐ, ఏఐటీయూసీ సమితి సమావేశం ప్రతాప్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్‌రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్‌బాబులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మతోన్మాద కుట్రలు చేస్తూ లడ్డు పేరుతో రాజకీయాల చేయడం తగదన్నారు. హిందువులు క్రిస్టియన్లు ముస్లింలు అంటూ రాష్ట్రంలో కులాలను అడ్డుపెట్టుకొని రెచ్చగొడుతున్నారని అన్నారు. అధికారం లోకి వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు ప్రజలకు చేసిం దేమీ లేదన్నారు. వందరోజుల చంద్రబాబు పాలనలో ఏమి అభివృద్ధి జరిగిందని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అధికారంలోకి వస్తున్న పాలక ప్రభుత్వాలు దొందు దొందుగా మారి ప్రజాసంక్షేమాన్ని విస్మరిస్తున్నాయన్నారు. ఉచిత బస్ హామీ అమలుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో అనేక సమస్యలు తిష్టవేశాయని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు దూరమయ్యాయని సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పాములపాడు మండల కార్యదర్శిగా చిలుక సుధాకర్‌ను ఎన్నుకున్నారు. సర్దార్ భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు వెంకటశివుడు, బీసన్న యేసేపు,అరుణ్ రషీద్, చాంద్ బాషా,లల్లు, స్వాతి,మూర్తు జాబి, తదితరులు పాల్గొన్నారు.

పాలకొమ్మ చెట్టుపై వాగ్వివాదం

విశాలాంధ్ర - నంద్యాల పాలకొమ్మ చెట్టుపైనే కౌన్సిల్ సమావేశం వాడివేడిగా సాగింది. మున్సిపల్ పురపాలక కార్యాలయంలో చైర్పర్సన్ మాబున్నీసా అధ్యక్షతన శనివారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం వాడి వేడిగా సాగింది. సమావేశంలో అజెండాలోని 11 అంశాలపై చర్చ జరుగుతున్న సమయంలో ఎన్జీఓ కాలనీలోని లలితానగర్ నుంచి పాల కేంద్రం వరకు 80 అడుగుల రోడ్డును 30 అడుగుల వరకు కుదించడంలో అటు టీడీపీ, వైసీపీ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేయడంతో చైర్ పర్సన్ మాబున్నిసా పాస్ చేయకుండా రద్దు చేసింది. మిగతా అజెండా అంశాలను ప్రవేశపెట్టగా అన్నింటికీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అనంతరం పలువురు సభ్యులు తమ వార్డుల్లోని సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. మరికొందరు తమ వార్డుల్లోని అభివృద్ధి పనులు జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కౌన్సిలర్లు ప్రతాప్ టాకీస్ మెయిన్ రోడ్డులో పాల కొమ్మ చెట్టు గతంలో ఉండేదని, అదిప్పుడు లేకుండా చేసి అక్రమంగా నిర్మిస్తున్న షాపుకు ఎవరు అనుమతి ఇచ్చారని సభలో వైసీపీ కౌన్సిలర్లు పట్టుబట్టారు. టిడిపి కౌన్సిలర్ ఖందే శ్యాంసుందర్ లాల్ మాట్లాడుతూ అక్కడ గతంలో పాలకొమ్మ చెట్టు ఉండేదని, రోడ్డు విస్తరణలో తొలగించారని పక్కన ఉన్న సెంటుంపావులో నిర్మిస్తున్న షాపు యజమానులకు అన్ని రికార్డులు ఉన్నాయని తెలిపారు. దీనిపై వైసీపీ కౌన్సిలర్లకు టిడిపి కౌన్సిలర్ల మధ్య వాదపవాదలు జరిగాయి. చైర్ పర్సన్ మాబున్నిసా కలుగజేసుకొని అక్కడ నిర్మాణాలను ఆపాలని అధికారులకు సూచించారు. సమావేశంలో వైస్ ఛైర్మన్, కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, కమిషనర్ నిరంజన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి, ఎంఈ గుర్రప్ప యాదవ్, డీఈలు జయబారత్ రెడ్డి. మదుకుమార్, నాగభూషణం రెడ్డిపాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించిన మంత్రి బీసీ



విశాలాంధ్ర బనగానపల్లె: సమస్యలు పరిష్కరించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, వివిధ వర్గాల ప్రజలు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ని కలిసి తమ సమస్యలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు, కొన్నిటిని సంబంధిత అధికారులను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు

విశాలాంధ్ర-డోన్ : ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవం సందర్భంగా ఉచితంగా శనివారం డోన్ పశువైద్యశాలలో 20 పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు వేసి, కుక్కల పెంపకం దారులకు, పశు సంవర్ధక సిబ్బందికి రేబిస్‌వ్యాధి గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ కుక్కలు, కోతులు, గబ్బిలాలు, నక్కలు, ఎలుకల ద్వారా రేబిస్ వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో వీధికుక్కలకు కూడా టీకాలు వేయిం చడం ద్వారా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ హుసేన్, డాక్టర్ హరీష్, డాక్టర్ సాయికీర్తి, సిబ్బంది రఫీ, నవ్య పాల్గొన్నారు.

6వ తేదీ నుంచి జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

విశాలాంధ్ర - నంద్యాల .. నంద్యాల పట్టణంలోని శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అక్టోబర్ నెల ఆరవ తేదీ నుండి జాతీయ స్థాయి జూనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు పిమౌలాలిరెడ్డి, పి. షేక్షావలి రెడ్డి వెల్లడించారు. బోచర్‌ను కర్నూలు జిల్లా సాఫ్ట్ బాల్ సెక్రెటరీ విజయ కుమార్‌తో కలసి ఆవిష్కరించారు. శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల, శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం సంయుక్తంగా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గృహాలను త్వరితగతిన నిర్మించుకోండి.

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: గృహాలను నిర్మించుకోవాలని మండల ప్రత్యేక అధికారి సోమ శివారెడ్డి పేర్కొన్నారు. శనివారం కోవెలకుంట్ల పట్టణంలోని ఎస్సార్ బీసీ కాలనీలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా గృహాలు మంజూరైన లబ్ధిదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమశివారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ వరకు సమయం ఉందని అప్పటిలోగా ఇల్లు పూర్తికాని లబ్ధిదారులు పూర్తి చేసుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వం ఇంతవరకు ప్రారంభం కాని వాటిని రద్దు చేసే అవకాశం కూడా ఉందన్నారు.

వైకాపాను వీడి టీడీపీలో చేరిక

పార్టీలో చేరిన వారికి అండగా ఉంటాం.. ఎమ్మెల్యే అఖిలప్రియ

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : తమను నమ్మి పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామానికి చెందిన మన్నే చిన్న రామిరెడ్డి, మన్నే మోహన్ రెడ్డి, తీగలపల్లి లక్ష్మిరెడ్డి, తిరుమలకొండ పెద్దన్న, తిరుమలకొండ చిన్నన్న, నరసింహుడు వీరి అనుచర వర్గం 20 కుటుంబాలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమక్షంలో వైకాపాని వీడి టిడిపిలో చేరారు. పడకండ్ల టిడిపి గ్రామ నాయకులు చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి, బద్రి సుధాకర్ రెడ్డి, బాల పుల్లారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరడం జరిగింది.

పాఠశాలల్లో క్రీడాభివృద్ధి కి రూ1.40 కోట్లు

విశాలాంధ్ర - చాగలమర్రి జిల్లాలో పిఎం శ్రీ క్రింద ఎంపికైన పాఠశాలలలో క్రీడాభివృద్ధి కి ప్రభుత్వం రూ 1.40 కోట్లు నిధులు మంజూరు చేసిందని సమగ్ర శిక్షా డీఈ నాగభూషణం రెడ్డి తెలిపారు.చాగలమర్రి పట్టణం లోని జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాల లో క్రీడా విభాగాల కోర్టులకు శనివారం కొలతలు వేసారు.అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో పిఎం శ్రీ క్రింద 28 పాఠశాలలు ఎంపికయ్యాయన్నారు.ఒక్కొక్క పాఠశాలలో రూ 5 లక్షలతో క్రీడాభివృద్ధి కోసం క్రీడా మైదానాలను చదును చేయడం,వివిధ ఆటలకు చెందిన కోర్టులను నిర్మించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఏఈ శంకరయ్య,హెచ్ఎం విజయలక్ష్మి,ఉపాధ్యాయనీలు పాల్గొన్నారు.

రైతుల భూములకు పరిహారం అందజేతపై సిపిఐ హర్షం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం, కందికాయపల్లె గ్రామాలలో సోలార్ కంపెనీ తీసుకున్న రైతుల భూములకు పరిహారం అందచేయాలని సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చామని, అందుకు స్పందించిన అధికార యంత్రాంగం ఆయా గ్రామాలకు చెందిన రైతులకు నష్టపరిహారం అందజేయడం పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి యస్. బాబాఫక్రుద్దీన్‌లు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అండతో అప్పటి డిప్యూటీ తాసిల్దార్ నారాయణరెడ్డి రైతులకు నష్ట పరిహారం అందించడంలో అనేక అవినీతి, అవకతవకలు జరిగాయని వాటిపైన కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పాణ్యం మండలంలో గ్రీన్కో సోలార్ కంపెనీకి వందల ఎకరాల భూములను పిన్నాపురం, కందికాయ పల్లె గ్రామాలకు చెందిన రైతుల భూములను సేకరించి వారికి ఇవ్వవలసిన నష్ట పరిహారంలో అనేక అవకతవకలు జరిగాయని, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అండ చూసుకొని పాణ్యం డిప్యూటీ తాహసిల్దార్‌గా పనిచేస్తున్న నారాయణరెడ్డి వందల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని వాటిపై కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలన్నారు. పిన్నాపురం గ్రామ రైతుల భూముల పరిహారంలో అవినీతికి పాల్పడిన వారందరినీ చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఈ విషయం పైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ పిన్నాపురం గ్రామాన్ని సందర్శించి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని, అవినీతిని వెలికి తీసి వారిని చట్టపరమైన చర్యలు చేపట్టకపోతే సిపిఐ ఆధీనంలో పెద్ద ఎత్తున ఆందోళనలో నిర్వహిస్తామని హెచ్చరించారు.

నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలి

విశాలాంధ్ర. నందికొట్కూరు దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ద్వారా తక్షణమే భర్తీ చేయాలని సిపిఐ నాయకులు రఘురాం మూర్తి, శ్రీనివాసులు అన్నారు. శనివారంస్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహానంది ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117 వ జయంతినీ పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారిపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు భగత్ సింగ్ 23 సం ల అతి చిన్న వయస్సులో భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరికంభాన్ని ముద్దాడిన యువ కిశోరం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబాన్ని ఎగతాళి చేస్తూ వీరులకు ప్రాణం గడ్డిపరకతో సమానం అంటూ చిరునవ్వుతో ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినదిస్తూ ఉరికంబాన్ని ఎక్కినమహానుభావులు కొనియాడారు.భగత్ సింగ్ లాంటి పోరాట పటిమ దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థి యువత ఆదర్శంగా తీసుకొని విద్యా, వైద్యం,ఉపాధి,హక్కులకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఉద్యమించి సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగశేషు, చందు ,ఆనంద్, నరసింహ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలి

విశాలాంధ్ర. నందికొట్కూరు : తిరుమల పవిత్రతను, లడ్డు ప్రసాదం విశిష్టతను మతి చెందిన ముఖ్యమంత్రి చంద్రబాబు అపవిత్రం చేసినందుకు,ఆయనకు ఆ దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని వైసిపి నందికొట్కూరు సమన్వయకర్త డాక్టర్ దార సుధీర్ అన్నారు. ఆయన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు శనివారం వైసీపీ పార్టీ పిలుపు మేరకు నందికొట్కూరులోని శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైసీపీ పార్టీ నేతలు, జెట్‌పిటిలు యుగందర్‌రెడ్డి,జగదీశ్వరరెడ్డి,సోముల సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న మల్లారెడ్డి, టౌన్ ప్రసిడెంట్ మన్సూర్ అహ్మద్, మండల కన్వీనర్ లు లోకేశ్వరరెడ్డి, మచ్చ నాగరాజు, పుల్యాల నాగిరెడ్డి, పాల్గొన్నారు.

నీచపు రాజకీయాలు ఏమిటి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం తిరుమల లడ్డు ప్రసాదం విషయంలో రాజకీయాలు చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆయన తన అనుచర బృందంతో కలిసి అహోబిల లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం రాజకీయాలు ఇకనైనా మానుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఏవైతే హామీ ఇచ్చారో అవి నెరవేరిస్తే మంచిదన్నారు. దేవుని విషయంలో మీరు ఇదే విధంగా ప్రవర్తిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు కూటమి ఎమ్మెల్యేలకు భగవంతుడే సరైన బుద్ధి చెప్తారన్నారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైస్ ఎంపిపి నాసారి ప్రసాద్, వైకాపా నాయకులు సింగం వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

నిందలు వేసి నిర్ధారణ చేసి విచారణ అంటే ఎలా

విశాలాంధ్ర-అవుకు: సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి శ్రీవారి ప్రసాదం అయిన లడ్డు కల్తీ చేశారు అని నిందలు వేసి వారే నిరూపించి విచారణకు ఆదేశించడం ఏమిటి అని అవుకు మండలాధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం కల్తీ లడ్డు వ్యవహారాన్ని నిరసిస్తూ అవుకు పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చల్లా కార్యాలయంలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, కాటసాని తిరుపాల్రెడ్డిలు విలేకరులతో మాట్లాడుతూ తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి నిజా నిజానిజాలను నిగ్గు తేల్చాలని అన్నారు. ముఖ్యమంత్రి నిందలు వేసి నిజనిర్ధారణ చేసిన తర్వాత విచారణ అంటే ఆ విచారణ ఎలా కొనసాగుతుంది, నివేదిక ఎలా వస్తుందో అని అన్నారు. వాస్తవానికి కల్తీ జరిగి ఉంటే ఎవరు తప్పించుకోలేరని అన్నారు.

మనోభావాలను దెబ్బతీయడం సరికాదు

విశాలాంధ్ర - నంద్యాల .. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంపై సీఎం చంద్రబాబు రాజకీయ దుర్బుద్ధితో లేవనెత్తిన దుష్ప్రచారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని, ఇటువంటి అసత్యపు ప్రచారాలు ఇకనైనా సీఎం చంద్రబాబు మానుకోవాలని, ఆ అఖిలాండ బ్రహ్మాండ కోటి నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి మంచి బుద్ధిని ప్రసాదించాలని, నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు కోరారు. నంద్యాల గుడిపాటి గడ్డలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు చేసి పాపాన్ని ప్రక్షాళనం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ ప్రతాప్ రెడ్డి రామసుబ్బయ్య, శరత్, కౌన్సిలర్స్ కృష్ణ మోహన్, పున్న రాజేశ్వరి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర. నందికొట్కూరు పట్టణ పురపాలక సంఘం చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ బేబీ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం శనివారం వాడి వేడిగా గందరగోళంగా ముగిసింది. ఎజెండాలోనే తాము సూచించిన అంశాలను ఆమోదం తెలపాలని ఎమ్మెల్యే వర్గానికి చెందిన కౌన్సిలర్లు జాకీర్ హుస్సేన్, చిన్న రాజు, భాస్కర్ రెడ్డి,ధర్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని అధికారులకు సూచించారు. ప్రజలకు ఆమోదం కానీ ప్రదేశంలో పట్టణానికి దూరంగా నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయం పనులను రద్దు చేయాలని సభ్యులు తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే సమావేశంలో బైరెడ్డి వర్గానికి చెందిన ఇరువురి కౌన్సిలర్ల మధ్య వాగిద్వాదం నెలకొంది. ఒకరిపై ఒకరు పరస్పరం దూషణలకు దిగారు. సందర్భంగా బైరెడ్డి వర్గానికి చెందిన కౌన్సిలర్ అబ్దుల్ రావుఫ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో కౌన్సిల్ వర్గాలుగా విడగొట్టుకుంటూ తమ పంతం నెగించుకోవాలని తపనతో, దురుద్దేశంతో, ఇతర వార్డుల అభివృద్ధికి ఆటంకం కలిగించాలని చూడడం సరికాదన్నారు. అధికారుల దృష్టిలో 29 వార్డులు సమానమేనని, అధికారులు ఎవరి పంత పడకుండా అన్ని వార్డులు సమన్వయం చేయాలన్నారు. ప్రలోభాలకు చేయడం, భయభ్రాంతులకు గురి చేయడం అవివేకమని అన్నారు. తమ వార్డులకు అన్యాయం జరిగితే టిడిపి పెద్దల దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు. అనంతరం కౌన్సిలర్ లాలూ ప్రసాద్ మాట్లాడుతూ మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని ప్రజా సమస్యలు మాట్లాడే హక్కు దళిత కౌన్సిలర్లకు లేదా అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో1, 12 వార్డుల కౌన్సిలర్ల మధ్య తీవ్ర మాటలు యుద్ధం నెలకొంది. దీంతో సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. ఎమ్మెల్యే వర్గీయులు తమ పంతం నెగ్గించుకోని పనుల ఆమోదం తెలుపుకొని సమావేశంనుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చాంద్బాషా, సురేషు,అశోక్, నాయబ్, శాంత కుమారి, కృష్ణవేణి, రాధిక, మందాడి వాణి, సమీరా భాను, రేష్మ, లక్ష్మీదేవి, బోయ జయమ్మ, సుమలత,సిఐలుప్రవీణ్ కుమార్ రెడ్డి,సుబ్రహ్మణ్యం, సచివాల సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

12 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్.

విశాలాంధ్ర రుద్రవరం. మండలంలోని నక్కల దీన్నే గ్రామంలో పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్టు చేయడం జరిగిందని ఎస్సై వరప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల మేరకు నక్కలదిన్నె గ్రామానికి చెందిన రామయ్య గేదెల షెడ్డులో అందర్ బాహర్ ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందన్నారు. దాడిలో 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 40 వేల 180 రూపాయల నగదు, ఏడు సెల్ ఫోన్లు, మోటార్ బైకు ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

పార్కును ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర ఆత్మకూరు రూరల్ : ఎన్నో సంవత్సరాల నుండి పట్టణ ప్రజలకు విశ్రాంతికి ఉద్యోగులకు చిన్నపిల్లలకు ఆటవిడుపు కొనసాగించేందుకు పార్కును ఏర్పాటు చేయాలని శనివారం పట్టణంలోని చక్రం హోటల్ సమీపంలో ప్రభుత్వ లేవుట్లలలో మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ రాజకుమారికి పట్టణానికి చెందిన సామాజికవేత్త టిడిపి మైనార్టీ నాయకుడు మోటర్ షఫీవుల వినతి పత్రం అందజేశారు. అధికారుల సమక్షంలో వెంటనే స్పందించిన కలెక్టర్ త్వరలోనే మున్సిపల్ అధికారులతో ప్రణాళికలు సిద్ధం చేపిస్తామని భరోసా కల్పించారు. వీరితోపాటు టీడీపీ నాయకులు శాలి పైల్వాన్, నూర్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.లెనిన్ బాబు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ మూనెప్ప

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ .. భగత్‌సింగ్ బ్రిటీష్ సామ్రాజ్య వాదుల గుండెల్లో సింహస్వప్నమని, భగత్‌సింగ్ ఆశయాల సాధనకు ప్రతి యువత కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలులోని సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాలర్పించారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు అధ్యక్షత వహించాడు ఈ సందర్భంగా లెనిన్ బాబు, మునెప్ప మాట్లాడుతూ ఆ.. యోధుడు భగత్‌సింగ్ పేరు వింటేనే రోమాలు నిక్కబొడుస్తాయని, బ్రిటీష్ అధికారులు సైతం తమకు తెలియకుండానే శాల్యూట్ చేస్తారని, భారత స్వాతంత్ర కోసం 23 ఏళ్లకే తన ప్రాణం బలిదానం చేసి యువతరంలో జ్వాలను రగిల్చాడు అన్నారు. ఆయన స్ఫూర్తితో విద్యారంగంలో వస్తున్న కాషాయకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు గిద్దమ్మ, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న, నగర నాయకులు నాగరాజు, చంటి, హుస్సేన్, నాగేశ్వరుడు, మధు, శ్రీనివాసులు, శ్రీకాంత్, ప్రభాకర్ , సురేంద్ర, ఏఐఎస్ఎఫ్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి అశోకు నగర నాయకులు అభి, రాము, చిన్న, గోవర్ధన్, రవి తేజ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, బద్రి, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రగిలే విప్లవ జ్వాల భగత్ సింగ్

విశాలాంధ్ర హొళగుంద : స్థానిక తేరు బజార్ నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో "సర్దార్ భగత్ సింగ్" 117వ జయంతి వేడుకల సందర్భంగా సర్దార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీరంగ మండల కార్యదర్శి సతీష్ కుమార్ మండల అధ్యక్షుడు కాకి గాదిలింగ శనివారం మాట్లాడుతూ రగిలే విప్లవ జ్వాల భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ నడవాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్ తరుణ్ రంజిత్ పాల్గొన్నారు.

సామ్రాజ్య వాదుల గుండెల్లో సింహస్వప్నం

విశాలాంధ్ర.మంత్రాలయ.. భగత్ సింగ్ బ్రిటీష్ సామ్రాజ్య వాదుల గుండెల్లో సింహస్వప్నమని పలువురు నాయకులు అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి మొహిద్దీన్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ ధైర్యానికి ప్రతీక. దేశభక్తికి ప్రతిరూపం. భగత్ సింగ్... ధీరత్వానికి మారుపేరు. నవతరానికి ఒక స్ఫూర్తి భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్‌సింగ్ నిదర్శనం నేటి యువతకు వెలుగు దారి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అరుణ ఆచారి రాజు,వీరేష్,నవిన్, మహిళా కో కన్వీనర్ శిరిష, మహాలక్ష్మి మల్లికా,తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగు జాడల్లో నడుద్దాం

విశాలాంధ్ర-పెద్దకడబూరు : కల్లుకుంట గ్రామంలోని బస్టాండ్ ఆవరణంలో శనివారం భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాఫర్ పటేల్, దస్తగిరి, సిపిఐ నాయకులు రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిక్కన్న, సీపీఐ గ్రామ శాఖ కార్య దర్శి సర్దార్ పటేల్, చిన్నకడుబూరు శాఖ కార్యదర్శి తిక్కన్న ,డోలు హనుమంతు, గిద్దయ్య, రామాంజీ, ఇర్ఫాన్ పటేల్, గోపాల్, సీపీఐ సీనియర్ నాయకులు, గుడికల్ ఇస్మాయిల్,హనుమంతు, ఏఐఎస్ఎప్ నాయకులు, హజరత్ బాషా, రిహాన్, షేక్షావలి, శివరాజు, ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్య దర్శులు మహమ్మద్ దస్తగిరి, హుస్సేన్ చంద్ర పాల్గొన్నారు.

ఉద్యమాలు చేపడుదాం...

విశాలాంధ్ర-పత్తికొండ: భగత్ సింగ్ ఆశయ సాధనకు ఉద్యమాలు చేపడుదామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దయ్య, హనుమేష్ లు అన్నారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన విప్లవ యువ కిశోరం భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకుందాం అన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి

విశాలాంధ్ర కౌతాళం:- ప్రతిభ ఉన్నత పాఠశాలలో విప్లవ వీరుడు, స్వాతంత్ర సంగ్రామంలో ఉవ్వెత్తున ఎగిసిన అగ్ని గోళం, 23 ఏళ్ల వయసులోనే ఉరిశిక్ష పడుతుందని తెలిసినా దేశం కోసం అడుగు ముద్దాడిన త్యాగశీలి సర్దార్ భగత్ సింగ్‌కు జోహార్లు అర్పిస్తూ 117వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, సీనియర్ ఉపాధ్యాయులు ఈరన్న, మాట్లాడుతూ భగత్ సింగ్ ఆలోచనలు, ఆశయాలు, యువతకు, విద్యార్థినీ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భగత్ సింగ్ వెంట నడిచిన రాజ్ గురు, సుఖ్ దేవ్.... వారిని కూడా ఆదర్శంగా తీసుకోవాలని, సూచించారు. కార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి, పాఠశాల పర్యవేక్షకులు, భీమేష్ ,రాజు, శిరీష ,ముంతాజ్,, శ్రీనివాసులు వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్ పాల్గొన్నారు.

సమాజం పట్ల బాధ్యతతో మెలగాలి

విశాలాంధ్ర-దేవనకొండ : భారత స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ భగత్ సింగ్ స్ఫూర్తితో సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని మండల తహశీల్దార్ డి.లోకేశ్వరా రావు,మాజీ సర్పంచ్ ఉచ్చిరప్ప, మాజీ ఎంపీటీసీ నరసరావు, కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శర్మలు అన్నారు.శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా 'నేటి సమాజ మార్పు-విద్యార్థి పాత్ర' అనే అంశంపై ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన "సెమినార్"కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల ఆర్ఐ వెంకటేశ్వర్లు, కళాశాల లెక్చరర్ కృష్ణమూర్తి, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఆనంద్, రామాంజనేయులు, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్ నాయకులు ఉమేష్, సురేంద్ర,రాహుల్ , బాలరాజు, భరత్,శేఖర్, నాగార్జున, రాకేష్,ఆశోక్ పాల్గొన్నారు.

యువత ఆదర్శంగా తిసుకోవాలి

విశాలాంధ్ర ఓర్వకల్లు.. ఓర్వకల్లు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రాపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్, అర్వీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్ర నాథ్.మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ప్రేమతో ముద్దాడినటువంటి వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ చంద్రరెడ్డి. రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సుదకార్. మహబూబ్ బాషా యువజన సంఘం నాయకులు వలి. ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో

విశాలాంధ్ర : కోడుమూరు స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యార్థి, యువత మార్గదర్శి, ఆదర్శప్రాయుడు సర్దార్ షహీద్ భగత్‌సింగ్ జయంతి వేడుకలను కోడుమూరు ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి బి.రాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ మండల నాయకులు వీరంజినేయులు, మునిస్వామి, వీరేంద్ర పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎమ్మిగనూరు .. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన లోకం ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి రంగన్న తెలిపారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్, సిపిఐ నాయకులు సమీవుల్లా, కెసి జబ్బర్, కాజా, వీరేష్, అజా రుద్దీన్, నాయకులు రామాంజనేయులు, శ్రీరామ్, ఖాదర్, బాలు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందించడం హర్షణీయం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-ఆలూరు .. అమెరికాలో నివాసం ఉంటున్న గోరంట్ల వాసుబాబు ఆలూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆలూరు, ఉర్దూ పాఠశాల, మొలగవల్లి ఆది ఆంధ్ర పాఠశాల, పాఠశాలలకు బోధన సామగ్రి, సైన్స్ పరికరాలను అందించడం హర్షనీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మన వెనకబడిన ఆలూరు నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. శనివారం పాఠశా లలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి వీరభద్రగౌడ్ బోధన సామగ్రి సైన్స్ పరికరాల ప్రారంభోత్సవం చేశారు. అనంతరం విద్యార్థులపు ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ చదువుతో పాటు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని చెప్పారు. ఇప్పటినుంచి మీరు కూడా ఇలాంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని విద్యార్థులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కొమలాదేవి, చిరంజీవి రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, చేతివృత్తుల రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ నాయకులు భూపేష్, రామాంజనేయులు, రంగన్న, బాలికల ఉన్నంత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుజాత, బాలుర ఉన్నంత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగచౌడయ్య, సత్యనారా యణ, కేజీబీవీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుహాసిని, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాఘవరావు పాల్గొన్నారు.

ఆలూరు ప్రాంత అభివృద్ధికి జర్నలిస్టులు చేసిన ప్రయత్నం అభినందనీయం

విశాలాంధ్ర-ఆలూరు : ఆలూరు ప్రాంత అభివృద్ధికై ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు చేసిన ప్రయత్నం అభినందనీయ మని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు శనివారం ఆలూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలూరు అభివృద్ధిలో మీడియా,ప్రజా ప్రతినిధులు,అధికార్ల పాత్ర పై ఈనెల 22న నిర్వహించిన సెమినార్లో పలు సమస్యలపై ప్రస్తావించడం ద్వారా సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతం వెనుకబాటుకు గురి అవుతుందని అన్నారు. నియోజవర్గంలో సాగు నీటి వనరులు లేకపోవడమే ప్రధాన కారణం అన్నారు. త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు రహదారులు అస్తవ్యస్తంగా మారిపోయాయని అన్నారు. వేదవతి, నగరడోణ ప్రాజెక్టులు పూర్తి అవుతే సాగు త్రాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఇందుకోసం ఆలూరు ప్రాంత ప్రజాప్రతినిధులు, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి నాగరాజు తో కలిసి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి జర్నలిస్టులు నిర్వహించిన సెమినార్ వృధా కాకుండా అందులో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య చేతివృత్తుల రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ నాయకులు భూపేష్, రామాంజనేయులు, రంగన్న, భాష అనంతరం ఏపీడబ్ల్యూజే జిల్లా తాలూక నాయకులు స్వరూప్, శ్రీధర్, సురేష్,చంద్రబాబు, మండల కార్యదర్శి వీరేష్,తాలూక నాయకులు రాజేష్, గోపాల్,దానియేలు, భీమా,రాం మోహన్, రంగస్వామి, నారాయణ, వీరేష్, ఏర్రి స్వామి, ఖాదర్,సాయి ఆయనను సన్మానించి మెమొంటో అందజేశారు..

ఏఐఎస్ఎఫ్, సీపీఐ ఆధ్వర్యంలో తలసేమియా పిల్లలకు రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-వెల్దుర్తి: సర్దార్ భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్, సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాలలో తలసేమియా విద్యార్థుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ముందుగా కళాశాలలో సర్దార్ భగత్ సింగ్ చిత్రపటానికి తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, చిన్నపిల్లల డాక్టర్ బాలచంద్రారెడ్డి, ఏఎస్ఐ శివరాం రెడ్డి, విద్యానికేతన్ విద్యాసంస్థల రమణాచలం, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాగభూషణం, కేవీఆర్ కళాశాల లెక్చరర్ శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, సిపిఐ మండల కార్యదర్శి కృష్ణ, పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ప్రేమతో ముద్దాడిన వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ అన్నారు. చిన్న వయసులోనే అనేక ఉద్యమాలు చేసి జలియన్ వాలాబాగ్ ఘటనతో జనరల్ డైయర్‌ను చంపాలనే ఉద్దేశంతో విప్లవాల సైదు మొగ్గ చూపిన ధీరుడు భగత్‌సింగ్ అన్నారు. లాలాల లజపతిరాయ్ మరణానికి కారణమైన జేమ్స్ స్కాట్ పోలీస్ స్టేషన్ ముందరిని కాల్చి చంపి తదనంతరం పార్లమెంటులో ఒక బాంబులు వేసి పారిపోయాడన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో బ్రిటిష్ వారికి స్వయంగా లొంగిపోయి ఉరికంబాన్ని ముద్దాడేటప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం క్షమాభిక్ష కోరమని నిరాకరించిన ఆయన ధైర్యం అందరికీ ఆదర్శంఅన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి.రాజు, పట్టణ సహాయ కార్యదర్శి ఎం.చిన్న మాదులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిలిపి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు బి.సుధీర్, బి.జె.సుమంత్ ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు సహనంద్ సురేంద్ర యాదవ్, మండల ఏఐఎస్ఎఫ్ గర్ల్సున్వీనర్మనజి. గౌతమినాయకురాలు, జయమ్మ, గీతాంజలి, మండల నాయకులు సురేంద్రబాబు, రాజేంద్ర, శానాస్, సి.అశోక్, లక్ష్మీ ప్రసాద్, షాహిద్, భవాని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని కూటమిలో మరోసారి బయటపడ్డ విభేదాలు

- అన్న క్యాంటీన్ బిల్లు కోసం టీడీపీ నాయకుల నిరసన, వాగ్వాదం

విశాలాంధ్ర-ఆదోని : ఆదోనిలో కూటమిలో మరోసారి విభేధాలు భగ్గుమన్నాయి. శనివారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే పార్థసారథి, మున్సిపల్ కమీషనర్ కౌన్సిల్ సమావేశ భవనంలో టిడ్కో లబ్దిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం అనంతరం కార్యాలయానికి వచ్చిన టీడీపీ నాయకులు, కాంట్రాక్టర్లకు అన్న క్యాంటీన్‌కు సంబంధించిన బిల్లులను అజెండాలో పెట్టలేదని నేలపై కూర్చోని నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్ బిల్లులను జరగబోయే కౌన్సిల్ అజెండాలో అధికారుల ప్రమేయంతో పెట్టలేదా లేకా ఎవరైనా పెట్టకని చెప్పడంతోనే పెట్టలేదా అని టీడీపీ నాయకులు భూపాల్‌చౌదరి, రంగస్వామినాయుడు, తిమ్మప్ప, వెంకటేష్ చౌదరి ఇతర నాయకులు ఎమ్మెల్యే పార్థసారథి సమక్షంలో అధికారులను నిలదీశారు. ఆదోనిలో టీడీపీ అధికారంలో వుందా లేకా ప్రతిపక్షంలో వుందా అని ప్రశ్నించారు. దాదాపు రెండు గంటల పాటు టీడీపీ నాయకులు నిరసన తెలియజేయడంతో పోలీసులు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి నాయకులను నచ్చజెప్పారు. టీడీపీకి సంబంధించిన కాంట్రాక్టర్లు, నాయకులకు సంబంధించిన బిల్లులు కావడం తోనే అజెండాలో పెట్టలేదని పరోక్షంగా ఎమ్మెల్యేను విమర్శించారు. బిల్లు విషయమై భూపాల్‌చౌదరీ కమీషనర్‌తో చర్చించగా అన్న క్యాంటీన్ పనులపై ఫిర్యాదు రావడంతో విచారణ చేసి బిల్లులు పెడతామని కమీషనర్ సమాధానం ఇచ్చారు.

కూటమిలో ఎమ్మెల్యే వర్సెస్ మీనాక్షినాయుడు మధ్య వున్న విభేదాలు మరోసారి బయటపడ్డాయని చెప్పవచ్చు. ఎమ్మెల్యే జోక్యంతోనే టీడీపీ నాయకులకు సంబంధించిన బిల్లులను పక్కకు పెట్టారని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నక్యాం టీన్ నిర్మాణంపై ఫిర్యాదు రావడం, బాడుగలకు పెట్టిన వాహనాల బిల్లులపై మీనాక్షి నాయుడుకు చెందిన బంధువులు, నాయకులు వచ్చి గొడవ చేయడంతో కూటమి ప్రతిష్ట దిగజారుతోందని అన్నారు.

పత్తి గిట్టుబాటు ధర ఇవ్వాలి

విశాలాంధ్ర కౌతాళం:- మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, మండలాలలో రైతులు ఎక్కువగా పత్తిని సాగు చేశారని కావున పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రాలయం నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి భాస్కర్ యాదవ్, మండల సెక్రెటరీ ఈరన్న, రైతు సంఘం నాయకులు భీమన్న, డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని మార్కెట్ యార్డ్‌లో రైతులకు రూ.5 వేల నుంచి రూ.6 వేలే ఇస్తున్నారు ఈ ధర రైతులకు నష్టం కలిగిస్తుందన్నారెు. క్వింటాల్కు 10 నుండి 12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మారెప్ప, హనుమంతప్ప, రమేష్, హనుమేష్ ప్రకాష్, ఆచారి, వెంకన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకమైన ఓపీ

విశాలాంధ్ర, కర్నూలు వైద్యశాల : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శనివారం నుండి ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక ఓపీ 4 విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు హాస్పిటల్ పర్యవేక్షకులు డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రతి ట్రాన్స్ జెండర్ ఏమైనా సమస్య ఉన్నచో వెంటనే కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కి వచ్చి చూపించుకోవాలని సూచించారు.

1న పత్తికొండ మండలానికి సీఎం రాక

పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



విశాలాంధ్ర. బ్యూరో కర్నూలు... ముఖ్యమంత్రి అక్టోబర్ 1 వ తేదిన పత్తికొండ మండలం పుచ్చకాయలమడ గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అక్టోబర్ 1 వ తేదిన పత్తికొండ మండలం పుచ్చకాయల మడ గ్రామంలో పెన్షన్ల పంపిణీలో పాల్గొంటున్నారని తెలిపారు. ఉదయం 11.40 గంటలకు గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి మధ్యాహ్నం 12.30 గంటలకు కర్నూలు ఎయిర్పోర్ట్‌కు చేరుకుంటారని, అనంతరం పత్తికొండ మండలం పుచ్చకాయలమడ గ్రామంలో నిర్వహించే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారన్నారు.. తదుపరి స్వచ్ఛతా హి సేవ ప్రతిజ్ఞ చేయించి, ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్థులతో సంభాషిస్తారని కలెక్టర్ తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి లోపాలు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు. పోలీసుశాఖ బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. హెలిప్యాడ్ వద్ద పూర్తైన పనులను మరల ఒకసారి పరిశీలించుకోవాలని, పోలీస్ వారితో కో ఆర్డినేట్ చేసుకొని బ్యారికేడింగ్ పనులను కూడా పరిశీలించు కోవాలని ఆర్ అండ్ బి ఎస్ఈని ఆదేశించారు.

మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయి..

: కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

విశాలాంధ్ర : కోడుమూరు ఆటల పోటీలు విద్యార్థినీ-విద్యార్థులకు మానసిక శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని,క్రీడా పోటీల ద్వారా వారిలో ఉత్సాహం, ఉల్లాసం ఏర్పడుతుందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను శనివారం కోడుమూరు ఎమ్మెల్యే ప్రారంభించారు. గాంధీ మహాత్ముడి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొని మెరుగైన ప్రతిభ రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు లభించే గుర్తింపు వలన, భవిష్యత్తులో ఉద్యోగాలకు ఎంతో ఉపయోగపడతాయని సూచించారు. కోడుమూరు నియోజకవర్గంలోని సిబెళగల్, గూడూరు, కోడుమూరు మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నుంచి అండర్ 17, 14 బాలుర ఆటల పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 17 వాలీబాల్‌లో రాజశేఖరరెడ్డి,అండర్ 14 వాలీ బాల్‌లో సి.జగన్, కేజఫిలిప్‌లు విజేతలుగా నిలిచారు.అండర్ 17 సి.ఉదయ్, వాలీబాల్ అండర్ 14 కే.రాజ శేఖర్ రెడ్డి బి.తిరుమలేష్‌లు, అండర్ 17 చెస్‌లో షోయబ్ మాలిక్, అండర్ 14 ఎన్‌బీసబా,వశీకర్,సెటిల్ బ్యాడ్మింటన్‌లో సి జగన్,ఎస్ ఐయాన్‌లు, అండర్ 14 యోగాలో జస్వంత్‌లు నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపిక అయినట్లు పీఈటి సురేంద్ర తెలియజేశారు.

కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారు

విశాలాంధ్ర-ఆలూరు : నియోజవర్గ కేంద్రంలో వైయస్సార్సీపి ఎమ్మెల్యే విరుపాక్షి రోడ్లు భవనాలు అతిథి గృహం నుంచి బయలుదేరి వాల్మీకి, అంబేద్కర్, పూలమాలేసి అనంతరం సాయి బాబా గుడిలో పూజలు చేసి విలేకరులతో మాట్లాడారు కూటమి ప్రభుత్వం రాజకీయాలను ప్రజలను గమనిస్తున్నారు వంద రోజుల పాలనలో ఏంచేయలేకపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వార్థ రాజకీయాలకు శ్రీవారి లడ్డును వివాదస్పందం చేయడం మంచిది కాదన్నారు. వేంకటేశ్వర స్వామిని రాష్ట్రంలోనే కాదు దేశం నలుమూలల నుంచి ఎంతో భక్తులు కొలుస్తు న్నారని, కూటమి పాలన వైఫల్యాలు కప్పిపుచ్చుకు నేందుకే ముఖ్యమంత్రి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని అన్నారు. చంద్రబాబు పాపానికి ప్రక్షాళన కోరుతూ ఆలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పార్టీ నేతల పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

శారదానికేతన్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

విశాలాంధ్ర - ఆదోని : విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న శారదానికేతన్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ భాష డిమాండ్ చేశారు. విద్యార్థులతో వెళుతున్న శారదానికేతన్ స్కూల్ బస్సులను శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సుల్లో అగ్గిపెట్టలో అగ్గిపుల్లలను ఏ విధంగా ఒకదానిమీద ఒకటి పెట్టలో వత్తి వత్తి పెట్టతారో ఆ విధంగా శారదానికేతన్ స్కూలు విద్యార్థులను ఒక సీటులో 8 నుంచి 10 విద్యార్థులను కూర్చోపెట్టి 100 నుంచి 120 మంది విద్యార్థులను తరలించడం దారుణం అన్నారు. స్కూల్ యజమాన్యం అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తూ విద్యార్థినిలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. పరిమితికి మించి ఎక్కువ విద్యార్థులు తరలిస్తున్న ఆర్టీవో చర్యలు తీసుకోకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు, వీర, శేఖర్, అంజి, అనిల్‌పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జిని కలసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఏపీ హైకోర్టు జడ్జి అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఆఫ్ కర్నూలు జ్యూడిషియల్ డిస్ట్రిక్ట్ డా.జస్టిస్ కె.మన్మధ రావుని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ బిందు మాధవ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. కర్నూలు డిస్ట్రిక్ట్ కోర్టు కాంప్లెక్స్‌లో జరగనున్న డిస్ట్రిక్ట్ జ్యూడిషియల్ ఆఫీసర్స్ వర్క్ షాప్‌లో, అదే విధంగా ఈ నెల 29వ తేదిన జరగనున్న డిస్ట్రిక్ట్ లెవెల్ జ్యూడిషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హై కోర్టు జడ్జి అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఆఫ్ కర్నూలు జ్యూడిషియల్ డిస్ట్రిక్ట్ డా.జస్టిస్ కె.మన్మధ రావుని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష, ఎస్పీ బిందు మాధవ్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి విషయాల పై చర్చించారు.

సంపాదనను సామాజిక సేవకు వినియోగించాలి

విశాలాంధ్ర - బళ్లారి చౌరస్తా : ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాలని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. నగర శివారు లోని హెూం ఆఫ్ హెూప్ అనాధాశ్రమ నిర్వాహకులకు నెల రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ శర్మ మాట్లాడుతూ అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలను నిర్వాహకులు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి నిర్వహిస్తుంటారని, అలాంటివారికి ఏదో ఒక రకంగా ప్రతి ఒక్కరూ సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు.అనాధాశ్రమంలోని చిన్నారులకు ఆరోగ్య సమస్యలు ఏమైనా వస్తే తనను సంప్రదించాలని నిర్వాహకురాలు బ్లెస్సికి సూచించారు.

జగన్మోహన్ రెడ్డిపై అభాండాలు మానుకోవాలి

విశాలాంధ్ర, సి.బెళగల్ .. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనవసరమైన అభాండాలు వేయడం మానుకోవాలని కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సతీష్ కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం కృష్ణదొడ్డి గ్రామంలో వెలసిన కోన వెంకటేశ్వర స్వామి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎదుటి వ్యక్తులపై అనవసరమైన ఆబాండాలు వేయకుండా మంచి బుద్ధిని ప్రసాదించాలని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని కోరినట్లు తెలిపారు. తిరుమలలో జగన్మోహన్ రెడ్డి హయాంలో లడ్డు కల్తీ జరిగిందని రాద్ధాంతం చేస్తూ ప్రజలలో మెప్పు పొందాలని చూడటం సిగ్గుచేటన్నారు. తప్పుడు కేసులు బనాయించాలని చూస్తే ప్రజలే తగిన గుణ పాఠంచెబుతారని అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 29, సెప్టెంబరు 2024

హామీలను నెరవేర్చలేకనే వివాదాలు సృష్టిస్తున్నారు..

విశాలాంధ్ర క్రిష్ణగిరి. రాష్ట్ర ప్రజలు చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపిస్తే ఇచ్చిన హామీలను నెరవేర్చలేక అబద్దాలు చెప్పుతూ వివాదాలు సృష్టిస్తున్నాడని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని కర్లకుంట గ్రామంలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని చంద్రబాబు అపవిత్ర పరుస్తూ తన స్వార్థ రాజకీయాలకు వాడుకుంటున్నాడని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ఏ తప్పు చేయలేదని సిబిఐతో విచారణ జరిపించాలని ప్రధానమంత్రి కి లేఖ వ్రాసారన్నారు. ఆలయ ఈవో లడ్డూలో ఎలాంటి కల్తీ జరగలేదని రిపోర్ట్ ఇచ్చినప్పటికీ చంద్రబాబు కుట్ర చేశారన్నారు.

కలియుగ దైవం పవిత్రతను కాపాడుకుందాం

విశాలాంధ్ర - గడివేముల : కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రతను కూటమి ప్రభుత్వం దెబ్బతిస్తుందని ఆ పవిత్రతను కాపాడుకుందామని మండల వైసీపీ నాయకుడు జడ్పీటీసీ ఆర్బీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాలతో శనివారం బిలకలగూడూరు సమీపంలో జిందాల్ శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ఆర్బీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అంటేనే మాటల మాంత్రికుడని, తిమ్మిని బొమ్మని, బొమ్మని తిమ్మిని చేయగల సమర్థుడన్నారు. వంద రోజుల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు వివాదం తెరపైకి తెచ్చారన్నారు. చంద్రబాబు చేస్తున్న పాపాన్ని గత వైసీపీ ప్రభుత్వం పై నెపం వేయడం సరికాదన్నారు. శివరామి రెడ్డి, రఘుమాధవరెడ్డి,గని శివానంద రెడ్డి, ఎల్లారెడ్డి, గని ప్రతాప్ రెడ్డి, పుల్లయ్య పాల్గొన్నారు.

తిరుపతి లడ్డుపై చంద్రబాబు రాజకీయం చేయడం తగదు

విశాలాంధ్ర : కోడుమూరు కలియుగ వైకుంఠ తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డు విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజకీయం చేయడం తగదని కోడుమూరు జెడ్పిటిసి సభ్యులు బిరఘునాథరెడ్డి అన్నారు. శనివారం ఉదయం కోడుమూరు పట్టణంలోని మాలవీధిలో ఉన్న శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయంలో వైసీపీ మండల కన్వీనర్ బి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు నోటికి ప్రాయశ్చిత్తం కలగాలని వేడుకుంటూ వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ విజయకుమార్ రెడ్డి,కోడుమూరు వైస్ ప్రెసిడెంట్ మాధులు,రవికుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లింగన్న, రాఘవేంద్ర,వార్డ్ నెంబర్ విష్ణు దాస్, రవి జింద ఈరన్న పాల్గొన్నారు.

డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలి

విశాలాంధ్ర-గోనెగండ్ల:-సీఎం చంద్రబాబు నాయుడు డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలని మండల వైసీపీ యూత్ అధ్యక్షులు టీకే బందేనావజ్ అన్నారు. శనివారం గోనెగండ్ల అంజినేయస్వామి దేవాలయంలో మండల వైసీపీ నేతలు పూజలు నిర్వహించారు. బందేనావజ్ మాట్లాడుతూ తిరుపతి లడ్డూ అపవిత్రం కావడం పట్ల ప్రాయ శ్చిత్త పూజలు నిర్వహించామని అన్నారు. చంద్రబాబు రాజకీయం మానేయాలన్నారు. మాజీ మండల కన్వీనర్ గోవిందు, ఎంపీటీసీ సభ్యులు పద్మనాభం, ముల్లా ఉసేన్‌వలి పాల్గొన్నారు.

విశాలాంధ్ర కొలిమిగుండ్ల : తిరుపతి పవిత్రతను కూటమి ప్రభుత్వం దెబ్బ తీస్తున్నదని వైసిపి నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ లలిత సుందరేశ్వరి దేవాలయంలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేకనే లడ్డు వివాదాన్ని కూటమి ప్రభుత్వం తెరపైకి తెచ్చిందని ఆరోపించారు. వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువి రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఎస్వి కృష్ణారెడ్డి, ఎస్‌రామిరెడ్డి, పేరం సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.

ఘనంగా వరల్డ్ హార్ట్ డే సెలబ్రేషన్స్

విశాలాంధ్ర - బళ్ళారి చౌరస్తా : శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ లో వరల్డ్ హార్ట్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.డి,సిఈఓ డాక్టర్ ఎస్.వి. చంద్రశేఖర్, కార్డియాలజిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర చెరుకూరి,సీ టీ సర్జన్ డాక్టర్ సుధీర్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి డాక్టర్ మాధవి,డాక్టర్ ఆదిత్య,డాక్టర్ రవిబాబు,డాక్టర్ బాలమురళీ కృష్ణ, హాస్పిటల్ సిబ్బంది,డాక్టర్ గణేష్ సిఓఓ, డిప్యూటీ జనరల్ మేనేజర్ నదీమ్,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ కీన్ కౌల్ హాజరయ్యారు. సిఈఓ డాక్టర్ ఎస్.వి. చంద్రశేఖర్, డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ 1972నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబరు,29న వరల్డ్ హార్ట్ డే జరుపుకుంటారని,ఈ దినోత్సవమును ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ లు సంయుక్తంగా నిర్వహిస్తాయినీ తెలిపారు. ప్రతి ఒక్కరు గుండె జబ్బులపై అవగాహన పెంచుకొని గుండెజబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవాలనీ తెలిపారు.తమ కాత్ల్యాబ్ లో సాధించిన కొన్ని ఘనతల గురించి చెప్పుకొచ్చారు. కాంట్రాస్ట్ పీసీఐ (ఎకెఐ పేషంట్స్)కు ఐవియుఎస్ ద్వారా చికిత్స,రిటబ్లేషన్ మెథడ్ ని క్యాల్సిఫైడ్ కరోనరీ ఆర్టరీస్ లో ఉపయోగించామని, లెఫ్ట్ బండల్ పర్మనెంట్ పేస్ మేకర్ ఇంప్లాంటేషన్, పిబిఎంవి,మెకానికల్ త్రోమ్బెక్టమీ,రేనల్ ఆర్టరీ స్టెంటింగ్, ఐవియుఎస్ గైడెడ్ పిటిసిఎ(ఇంట్రా వ్యస్కులర్ అల్ట్రా సౌండ్), కరోటీడ్ అర్టరీ స్టెంటింగ్ ఇప్పటి వరకూ 958కిపైగా గుండెకి సంబదించిన కేసులు విజయవంతంగా చేశామని తెలిపారు. సెప్టెంబర్ 27న తమ హాస్పిటల్ లో దాదాపు 300మందికి స్క్రీనింగ్ చేసి గుండెకు సంబంధించిన పరీక్షలు రూ.9000 ఖర్చు కాగా...ఆ పరీక్షలను ఉచితంగా చేశామని చెప్పారు.

3వ తేదీ నుండి దేవీ నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని విశ్వరూప కాలనీలో వెలసిన శ్రీ కాళికా మాత ఆలయంలో అక్టోబర్ 3 నుండి 13 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ శిల్పి దురుగడ్డ రవీంద్రచారి తెలిపారు. శనివారం ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల మూడో తేదీన కలసస్థాపనతో ప్రారంభమై 13వ తేదీ వసంతోత్సవంతో ముగిస్తాయన్నారు. దుర్గాష్టమి రోజున అమ్మవారి మహిషాసుర మర్దిని అలంకారం, మహర్నవమి మూలా నక్షత్రము రోజున కూడా ప్రత్యేక పూజలు, ఉత్సవము నిర్వహిస్తున్నట్లు చైర్మన్ రవీంద్రాచారి వివరించారు. ఆలయ ఉత్సవ కమిటీ కార్యదర్శి విశ్వకర్మ రామాచారి మాట్లాడుతూ కమిటీ సహకారాలతో ఈ ఏడాది కూడా అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఉత్సవాలను జయప్రదం చేయాలని రామాచారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిటీ అధ్యక్షురాలు అనురాధ, దురుగడ్డ సావిత్రమ్మ, ఆలయ కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ వారి సామాజిక బాధ్యతను అభినందించిన హైకోర్టు జడ్జి

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : జిల్లా కోర్ట్ ఆవరణ లో నాలుగు చోట్ల త్రాగునీటి సౌకర్యం కల్పించి సామాజిక బాధ్యత తీసుకున్న కెనరా బ్యాంక్ కర్నూల్ వారిని హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె.మన్మధరావు అభినందించారు శనివారం ఉదయం 10 గంటలకు త్రాగునీటి సౌకర్యం శరీరక వికలాంగులకు సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన ర్యాంపులను ఆయన ప్రారంభించారు. కెనరా బ్యాంకు వారు ఏర్పాటు చేసిన ఈ సౌకర్యం వల్ల కోర్టు సిబ్బందికి సాధారణ ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు గడిచిన మూడు రోజుల్లో కెనరా బ్యాంకు తిరుపతి రీజినల్ మేనేజర్ శ్రీ పాండురంగ మతం అయ్యా సహకారంతో ఏర్పాటు చేసినందుకు ఏజీఎం సుశాంత్ కుమార్ ను హైకోర్టు న్యాయమూర్తి ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో రామా చంద్ర రావు డివిజనల్ మేనేజర్ సురేష్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్తి ఇతర న్యాయ మూర్తులు న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అంతక్రియలకు కోర్టు అనుమతి

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : గడిచిన పక్షం రోజులుగా ఒక కుటుంబం మొత్తం సభ్యులు జైల్లో రిమాండ్ లో ఉండగా అదే కుటుంబాలలోని ఒక వ్యక్తి అకస్మాత్తుగా శుక్రవారం సాయంత్రం చనిపోగా అంత్రక్రియలకు చేసేవారు ఎవరు లేక గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న న్యాయవాది జైల్లో ఉన్న తల్లికి తమ్ముళ్లకు తాత్కాలిక బెయిల్ ఇవ్వాలని పిటీషన్ వేగా మానవత్వంతో స్పందించిన ఎస్సీ ఎస్టీ కేసులు ప్రత్యేక న్యాయస్థానం రంగారెడ్డి అనుమతి మంజూరు చేశారు పెద్ద కడుబూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీదేవి ఆమె కుటుంబం 10 మందిని పోలీసులు ఈనెల 13వ తేదీన అరెస్టు చేసి కర్నూలు ఆదోని జిల్లాలో రిమాండ్ కు పంపారు లక్ష్మీదేవి పెద్ద కొడుకు అలితి వాడు కావడంతో ఇంటివద్దే ఉండిపోయాడు గడిచిన పక్షం రోజుల్లో తన వాళ్ళందరూ జైలు పాలు కావడంతో పట్టించుకునే వారు ఎవరు లేక శుక్రవారం మృతి చెందాడు గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు వారి నాయా బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా శనివారం ముఖ్యమైన పనుల్లో నిమగ్నమైనప్పటికీ న్యాయమూర్తి రెండు రోజులు వారికి తాత్కాలిక బెయిల్ మంజూరు చేసి సోమవారం లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేశారు జైలు నుండి విడుదల అయిన వాళ్ళు శనివారం సాయంత్రం ఏడు గంటలకు అంత్యక్రియలకు పంపియాలని వారు తెలిపారు.

తిరుమల పర్యటన అడ్డుకోవడం దారుణం

విశాలాంధ్ర -కల్లూరు : వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరుమల తిరుపతి పర్యటన అధికారులు ప్రజాప్రతిని నిధులు అడ్డుకోవడం దారుణంగా ఉందని రాష్ట్ర అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి తో నే సాధ్యమవుతుందని సీనియర్ నాయకులు నాగేష్, రమణాలు అన్నారు. శనివారం ఉలిందకొండ గ్రామ వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి హిందువుల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్ కోట్ల నిధులు ఖర్చు చేసి ఎంతగానో కృషి చేశాడని అలాంటి ఆయనపై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు చంద్రకళ , సర్పంచ్ సుంకులమ్మ ఆధ్వర్యంలో చేయడం జరిగినది పాల్గొన్నవారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నాగేష్, ఏవి రమణ తెలుగు శీను సుదర్శన్ రెడ్డి పాలసుబ్బారెడ్డి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగులో ప్రతి రైతు రాణించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహోబిలం గ్రామంలో మాజీ కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు పండ్ల తోటల సాగులో రాణిస్తున్నారు. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పొలంలో జామా, మామిడి, కొబ్బరి వంటి పలు రకాల 100 మొక్కలను నాటామన్నారు. పండ్ల తోటల సాగుతో రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందన్నారు. మంచి లాభాల సాగు అని చెప్పారు. ప్రతి ఒక్క రైతు పండ్ల సాగులో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు తన వంతుగా సలహాలు, సూచనలు తెలియజేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని చెప్పారు.

తెలుగు సాహితీ దిగ్గజం గుఱ్ఱం జాషువా

విశాలాంధ్ర, జిల్లా పరిషత్ కర్నూల్ .. తెలుగు సాహితీ దిగ్గజం గుఱ్ఱం జాషువ ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి మురళి కృష్ణ అభిప్రాయపడ్డారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుర్రం జాషువా 129వ జయంతి స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పి మురళీకృష్ణ మాట్లాడుతూ వీరయ్య, లింగమ్మ దంపతులకు గుఱ్ఱం జాషువ 1895 సెప్టెంబర్ 28వ తేదీన గుంటూరు జిల్లా చాట్రగడ్డపాడు గ్రామంలో జన్మించారని, జాషువా తండ్రి పాస్టర్‌గా పనిచేశాడని కుల వివక్ష కారణంగా తోటి విద్యార్థులతో అవమానాలు ఎదుర్కొన్నాడని, ఉపాధ్యాయుడిగా పని చేశాడని, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ప్రచారకుడిగా పని చేశాడని, రేడియో కేంద్రంలో ప్రొడ్యూసర్‌గా పని చేశారని, 1964లో శాసనమండలిలో సభ్యత్వం పొందాడని జాషువా 36 గ్రంథాలు, ఎన్నో కవితా ఖండాలు రాశారని, కేంద్ర సాహితీ అకాడమీ పురస్కారం, కళా ప్రపూర్ణ, పద్మభూషణ్ పురస్కారాలు లభించాయని ఆయన తెలుగు భాషకు చేసిన సేవలు అమోఘమని జాషువా 1971 జూలై 24వ తేదీన మరణించారని ఆయన మరణం కవితా లోకానికి తీరని లోటని మురళీకృష్ణ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు కాంగ్రెస్ నాయకులు దామోదరం రాధాకృష్ణ ఎస్ సి బజారన్న, కే వెంకటరెడ్డి, పోతుల శేఖర్, రియాజుద్దీన్, షేక్ ఖాజా హుస్సేన్, ఈ లాజరస్, సాయి కృష్ణ, ఎస్ ప్రమీల ఏ వెంకట సుజాత బి సుబ్రహ్మణ్యం పసుపుల ప్రతాపరెడ్డి ఎన్ సుంకన్న, వసిబాషా పాల్గొన్నారు.

160 మీ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర తుగ్గలి: తుగ్గలి గ్రామంలో సీతారాముల దేవాలయం రోడ్డు పనులు గ్రామ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో శనివారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి లు ప్రారంభించారు. సీతారాముల దేవాలయం నుండి బెంగళూరు- మంత్రాలయం ప్రధాన రహదారి వరకు సుమారు 160 మీటర్ల సి.సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలియజేశారు. పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు ఆదేశానుసారం గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టి,ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామాంజనేయులు, పుల్లన్న, ఆకుల శ్రీనివాసులు, హాయద్ బాషా తదితర గ్రామ ప్రజలు,పెద్దలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర -ఓర్వకల్లు : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై సునీల్ కుమార్ శనివారం విలేకరులకు తెలిపిన వివరాలు.. తెల్లవారుజామున నన్నూరు గ్రామంలోని హైవే అబి దాబా సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనగా వ్యక్తికి రక్త గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తము కర్నూలు ప్రభుత్వాసుపత్రికి పంపగా అప్పటికే మరణించాడని వైద్యులు తెలిపారు. మృతుని భార్య రహిమాభి మృతుని గుర్తించి వనపర్తి జిల్లా టౌన్ గాంధీ నగర్‌కు చెందిన మహమ్మద్ షఫీ సన్నాఫ్ లేట్ అబ్దుల్ గఫూర్ చెందిన వాసిగా తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కొడుకు కూతురు సంతానం అని తెలిపారు

ఆరోగ్య సిబ్బందిపై డీఎంఅండ్ హెచ్ఓ ఆగ్రహం

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్య బృందం ఉన్నచోట పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై డిఎంఅండ్హెచ్ఓ వెంకట రమణ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం మండలం లోని మాయలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం బయట ఉన్న ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి ఉండడం, మురుగు నీరంతా ఉండడం, ల్యాబ్ పరిశుభ్రంగా లేకపోవడంపై వైద్యాధికారి రాబర్ట్ కెనడి, సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో కులాయిలకు సరఫరా అయ్యే నీటిని పరిశీలించి కాచుకుని నీరు తాగేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మాతా శిశు మరణాలు జరగకుండా, ముఖ్యంగా ప్రమాద సంకేతాలను గుర్తించి గర్భవతులను సరైన సమయంలో సరైన చికిత్స చేసి ఉన్నత ఆసుపత్రులకు రెఫర్ చేయాలన్నారు. నిర్లక్ష్యం చేసే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జూదం ఆడుతున్న పదిమంది అరెస్ట్

విశాలాంధ్ర బనగానపల్లె:జూదం ఆడుతున్న పదిమందిని పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ. 9,960 వేల నగదు స్వాధీనం చేసుకున్నామని టౌన్ సీఐ కృష్ణయ్య యాదవ్ తెలిపారు. శనివారం సాయంత్రం కొండపేట సమీపంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ దగ్గర జూదం అడ్డాపై పోలీసులు దాడి చేశారు. అక్కడ జూదం ఆడుతున్న వారిని చూసి వారిని అరెస్టు చేశారు

అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

విశాలాంధ్ర రుద్రవరం . ఎర్రగుడిదిన్నె గ్రామ వీఆర్ఏ తోకల రామ చంద్రుడు (53) అనారోగ్యంతో మృతి చెందినట్లు తాసిల్దార్ మల్లికార్జున రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రామచంద్రుడు తెల్లవారు జామున అస్వస్థకు గురై మృతి చెందాడన్నారు. మృతునికి భార్య శాంతమ్మ ,ఇద్దరు కుమార్తెలు, 1 కుమారుడు ఉన్నారన్నారు. వీఆర్ఏ దహన సంస్కారాల నిమిత్తం రెవెన్యూ శాఖ తరపున తక్షణ సహాయం కింద రూ.10 వేలు మృతుని భార్యకు అందజేశారు. వీఆర్ఏల సంఘం తరఫున రూ.5000 అందజేశారు. వీఆర్ఏ మృతికి డిప్యూటీ తాసిల్దార్ రవీంద్ర ప్రసాద్, వీఆర్ఓ వెంకటనారా యణ, వీఆర్ఏలు దానం, జంబులయ్య పలువురు వీఆర్ఏలు సంతాపం తెలిపారు.

ఏఐటీయూసీలో చేరిన యానిమేటర్స్

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని యానిమేటర్సు శనివారం సిఐటియు నుండి ఏఐటీయూసీలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ ఆధ్వర్యంలో చేరారు. అవుకు మండల ఏఐటియుసి అధ్యక్షులు నాగాంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతనంగా చేరిన యానిమేటర్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా వెంకటేశ్వరి, అలిపిర, ఉపాధ్యక్షులుగా కృపమ్మ, సహాయ కార్యదర్శిగా ఉగ్ర, ట్రెజరర్‌గా శ్వేత, కమిటీ మెంబర్లుగా మహాలక్ష్మి, అరుణ, శివమ్మ, శేఖర్, నాగరత్నమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బాల సంజీవులు, బండి వెంకటేశ్వర్లు,బాల హుసేని తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండండి

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండి పంటలను ఆశించే తెగుళ్ల నివారణకు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఏవో సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకుల సమీక్ష సమావేశంలో మాట్లాడారు. రబీ సీజన్లో రైతులు సాగు చేయబోవు పప్పు శనగకు సంబంధించి రసాయనిక ఎరువులు పెద్ద రైతులకే కాకుండా సన్న చిన్న కారు రైతులను దృష్టిలో ఉంచుకొని ఎరువులను అందించాలన్నారు. పంట కోత ప్రయోగాలు చేయడం ద్వారా దిగుబడులు బట్టి ప్రకృతి వైపరీత్యాల వల్ల తగ్గిన రైతులకు ప్రభుత్వం నుండి బీమా సౌకర్యం, నష్టపరిహారం అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఓ ఈశ్వరయ్య, ఏఈఓ రాణెమ్మలో పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: మండలంలోని మాయలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పట్నం జేమ్స్ అండర్ 14 విభాగంలో బాల్ బ్యాడ్మింటన్ లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. ఇటీవల జరిగిన నియోజక వర్గ స్థాయి పాఠశాల పోటీల్లో విద్యార్థి ప్రతిభ కనబరిచారు. అక్టోబర్ నెలలో జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో బాల్ బ్యాట్మెంటన్ క్రీడల్లో పాల్గొంటారు. ఈ మేరకు హెచ్‌ఎం షరీఫ్, పీఈటి సంజీవ గౌడ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని శనివారం అభినందించారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేసేలా అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఉమామహేశ్వర రావు, తహసిల్దార్ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ నరసింహారావులు సూచించారు. శనివారం మండలంలోని 11 గ్రామ సచివాలయాల్లో గ్రామ ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో కలిసి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ జగనన్న కాలనీలు, సొంత స్థలాలు కలిగిన 505 మందికి గత ప్రభుత్వంలో గృహాలు మంజూరయ్యాయన్నారు. 2025 మార్చినాటికి పూర్తిచేసేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల గృహాల వద్దకు వెళ్లి నిర్మాణాలు వేగవంతం చేసేలా చూడాలన్నారు.

లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

విశాలాంధ్ర బనగానపల్లె: పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి పాల్గొన్నారు. బిసి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను విద్యార్థి దశలో నే గుర్తించుకుంటే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందచేశారు.

నేటి నుంచి రిడ్జ్ స్కూల్‌లో ఫుట్‌బాల్ క్రీడా పోటీలు

విశాలాంధ్ర కర్నూల్, ఎడ్యుకేషన్ .. స్థానిక రిడ్జ్ పాఠశాలలో సి బి ఎస్ సి క్లస్టర్ సెవెన్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల బాలుర వాలీబాల్ పోటీలు స్థానిక రిడ్జ్ పాఠశాల కర్నూలు నందు నిర్వహించబడుచున్నవి. ఈ పోటీలు అండర్ 14, 17, 19 విభాగాలలో సెప్టెంబర్ 29వ తారీకు నుండి అక్టోబర్ రెండవ తారీకు వరకు నాలుగు రోజులపాటు జరగబోతున్నాయి .రెండు రాష్ట్రాల సీబీఎస్ఈ పాఠశాలల నుండి దాదాపు 3500 మంది విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. కర్నూల్ నగరంలో ఫుట్బాల్ క్రీడలు ఇంత పెద్ద ఎత్తున గతంలో ఎప్పుడూ కూడా నిర్వహింపబడలేదు. ఈ సంవత్సరం ఇంత గొప్పగా జరుగుతున్న ఫుట్బాల్ క్రీడలకు రిడ్జ్ పాఠశాల వేదిక కావడం ఎంతో హర్షించదగినది. ఈ సందర్భంగా రవీంద్ర రిడ్జ్ పాఠశాల యాజమాన్యం రవీంద్ర విద్యా సంస్థల చైర్మన్ జివిఎం మోహన్ కుమార్, రిడ్జ్ పాఠశాల సీఈఓ గోపినాథ్, గ్లోబల్ స్కూల్ సీఈఓ జి వంశీధర్, క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేంద్రన్ ,పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కమల్, క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు స్వాగతం పలుకు తున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రివర్యులు టీజీ భరత్ ,నంద్యాల , కర్నూల్ పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి, కురువ నాగరాజు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, హాజరవుతారని తెలిపారు.

న్యాయవాదుల సమస్యలపై స్పందిస్తా

హైకోర్టు జడ్జి కే.మన్మధరావు

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ .. రాష్ట్ర హైకోర్టు జడ్జి,ఫోర్ట్ పోలియో జడ్జి కె. మన్మధరావు జ్యుడీషియల్ వర్క్ షాప్ కర్నూల్ వచ్చిన సందర్భంగా ముందుగా స్టేట్ గెస్ట్ హౌస్ కర్నూల్ బార్ అసోసియేషన్ బాడీ కలిసి ఆయనకు పూర్వకంగా పూలే బోకెను అందజేశారు. అనంతరం కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.కృష్ణమూర్తి బిఎస్.రవికాంత్ ప్రసాద్ శనివారం కర్నూల్ బార్ అసోసియేషన్ నగరంలో బార్ అసోసియేషన్ ఆవరణంలో న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా కే.మన్మధరావు హాజరై వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ పై ప్రజలు నమ్మకాన్ని అనుగుణంగా మారుతున్న చట్టాలపై అవగాహన చేసుకుని న్యాయవాదులు మెలికగా న్యాయవాద వృత్తి చేపట్టాలని అలాగే న్యాయ వ్యవస్థ ప్రతిష్టంగా ఉండాలంటే న్యాయవాదులు మరియు న్యాయమూర్తులు బెంచ్ సమిష్టిగా ఉండాలన్నారు. కర్నూల్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు వై.జయరాజ్, బి. మురళీమోహన్, ఏ .మాదన్న జి.సుమనారని, విక్రమ్ సింగ్, జాస్మిని, రమేష్ వెంకట్రాముడు, భాస్కర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ప్రజాసేవే ముఖ్యం

విశాలాంధ్ర - నంద్యాల .. నంద్యాల పట్టణంలోని శిల్పా సేవా సమితి నందు 200 మంది మహిళలకు రూ.30 లక్షల రుణాలను నేడు బ్యాంక్ చైర్ పర్సన్ నాగిని రవి సింగారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గెలిచినా ఓడిన శిల్పా సేవా సమితి కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. గత 14 సంవత్సరాల నుండి శిల్పా మహిళా బ్యాంకును నిర్వహించడం జరుగుతుందని గెలిచినా ఓడిన రాజకీయాలకు కులమతాలకతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల ఆశీస్సులు పొందుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం డైరెక్టర్ పూర్ణిమ మేనేజర్ హరిలీల, సేవా సమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సహదేవుడు మహిళలు పాల్గొన్నారు.

పెసరవాయి ఫ్యాక్షన్ పికెట్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -గడివేముల : నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు పెసరవాయి గ్రామ పోలీస్ పికెట్ ను గడివేముల ఎస్ఐ నాగార్జున రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని పరిస్థితులపై సిబ్బందిని అడిగి తెలుసుకొని నిరంతరం అప్రమత్తంగాఉండాలన్నారు. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఎవరైనా గ్రామంలోకి కొత్తవారు కనపడితే నిఘా ఉంచాలన్నారు. గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకొని ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని తెలిపారు.

జగనన్న కాలనీకి నీటి సరఫరా

విశాలాంధ్ర. నందికొట్కూర్ .. సిపిఐ అనుబంధం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జగనన్న కాలనీలో మంచినీరు, మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ కార్యాలయం ముందు గత రెండు రోజుల కిందట ధర్నా చేసి అనంతరం శుక్రవారం ఏపీ రైతు సంఘం బృందం ఆధ్వర్యంలో జగనన్న కాలనీ పరిశీలించడం జరిగింది. అక్కడున్న ప్రజా సమస్యలను పరిశీలించి కాలనీలో నాలుగు బోర్లు ఉండగా మూడు బోర్లు పూర్తిగా పనిచేయడం లేదని మంచినీళ్లు రావడంలేదని వీధిలైట్లు రోడ్లో సమస్యల పైన అక్కడి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మున్సిపల్ కమిషనర్ బేబీని కలిసిన సందర్భంగా శనివారం బోర్ రిపేర్ చేయించి కాలనీవాసులకు నీటిని వదలడం జరిగిందని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ రైతు సంఘం ఆందోళన చేయడంతో అధికారులు మరమ్మతులు చేపట్టడం జరిగిందని, కాలనీవాసులు రైతు సంఘం జిల్లా నాయకులు పి వెంకటేశ్వర్లుకు మున్సిపల్ కమిషనర్‌కి ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ మనోజ్ కుమార్ రెడ్డి కి పత్రికా విలేకరులకు ధన్యవాదాలు తెలియజేశారు చేశారు.

మితిమీరిన వేగం వద్దు ..

విశాలాంధ్ర-చాగలమర్రి మితిమీరిన వేగంతో ప్రయాణించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెడ్ కానిస్టేబుల్ శంకర్ కోరారు.శనివారం పోలీస్ సిబ్బంది,ప్రజలతో చాగలమర్రి పట్టణంలోని పెద్దమకానం,రిక్వెస్ట్ స్టాప్, మల్లెవేముల రస్తా, ఆడ్డవాగు, మైన్‌బజారు మీదుగా హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడపొద్దన్నారు. ప్రాణాలు ఎంతో విలువైనవని కనుక ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు

సమాజ మార్పుకు యాదవులు ఐక్యం కావాలి

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్: సమాజ మార్పు కోసం యాదవులంతా ఐక్యం కావాలని అఖిల భారత యాదవ సంఘం రాయలసీమ యువజన సంఘం అధ్యక్షుడు శకునాల శివరామకృష్ణ, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మన్యం బాలస్వామి యాదవ్‌లు తెలిపారు. శనివారం ఆత్మకూరులో యాదవ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాదవ అభ్యుదయం అను నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేసి యాదవుల సభ్యున్నతికి విశేష కృషి చేస్తున్న సోంప్రకాష్ యాదవ్ అఖిలభారత యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు నుంచి జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.